# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# ప్రారంభ పరీక్ష (Pre – Test) – 2012 - 13

**తరగతి : 5వ**

**విషయం : తెలుగు** **విద్యార్థి పేరు :**

---

1. కింది పదాలు చదవండి.

   1. అంధకారం 2. బాలబాలికలు 3. అభిమానం 4. వీరవిహారం

   5. ప్రోత్సాహం 6. ప్రగతి 7. వెంకటాపురం 8. పరిరక్షణ

   9. పర్యావరణం 10. స్వయంవరం

2. కింది వాక్యాలు చదవండి

   1. మన దేశం పేరు భారతదేశం
   2. కబడ్డీ గ్రామీణ క్రీడ
   3. ప్రతిరోజూ వ్యాయమం చేయాలి.
   4. ఆరోగ్యమే మహాభాగ్యం
   5. ఆటలంటే మాకు ఎంతో ఇష్టం

3. కింద ఇవ్వబడిన ఖాళీలను సరియైన పదాలతో పూరించండి. (ఉట్లు, కన్నతల్లి, కాలు, మానై, సుఖం)

   అ. ఉన్న ఊరు ........................... లాంటిది

   ఆ. మొక్కై వంగనిది .................. వంగునా

   ఇ. అడుసుతొక్క నేల ................. కడగనేల

   ఈ. పిల్లి శాపాలకు ..................... తెగుతాయి.

   ఉ. నిద్ర ....................................... ఎరుగదు

4. కింది పేరా చదివి తప్పుగా ఉన్న పదాల కింద గీతగీయండి. వాటిని సరి చేసి ప్రక్కన రాయండి.

   భారత కథలో <u>అభిమనుడు</u>, పలాటి వీర చరితలో బాలచంద్రుడు ధైర సాహసాలు చూపి యుదాలు విజయాలు సాధించారు. ప్రస్తుత కాలంలో అనేక మంది బాల బాలికలు

కూడ ధైర సాహసాలు చూపుతున్నారు. మంటలో కాలిపోతున తన తమ్ముడిని, చెల్లిని కాపాడిన నాగలక్ష్మి సాహబాలిక అవారుకు ఎంపిక అయ్యింది.

ఉదా॥

1. అభిమన్యుడు
2.
3.
4.

5. కింది గేయాన్ని చదవండి. భావాన్ని సొంత మాటల్లో చెప్పండి.

సాయంత్రపు నీ రెండల
సరదాగా తిరుగుచుండ
అగుపించెను తోడేలుకి
అతి దీర్ఘపు దాని నీడ

అతి పెద్ద నీడ చూచి
అది మిక్కిలి గర్వపడియె
తాడి చెట్టు కన్న కూడ
తానే పొడవని తలంచె

6. కింది పేరా చదవండి. ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి. రాయండి.

బట్టలపై రంగుల బొమ్మలు వేయడాన్ని "అద్దకపు పరిశ్రమ" అంటారు. దీనిలో కుంచెలతో, కలాలతో రంగులు వేయటాన్ని "కలంకారీ" అని అంటారు. శ్రీకాళహస్తి, బందరు మొదలైన పట్టణాలలో కలంకారీ పరిశ్రమ ఉంది. తాటిపీచుతోను, కొబ్బరిపీచుతోను వస్తువులు తయారు చేసే పరిశ్రమ "పీచుపరిశ్రమ" అంటారు. వీటిని కుటీర పరిశ్రమలు అంటారు.

1. అద్దకం పరిశ్రమ అంటే ఏమిటి?
2. పీచు పరిశ్రమలో దేనితో వస్తువులు తయారు చేస్తారు?
3. "కలంకారీ పరిశ్రమలు" ఎక్కడెక్కడ ఉన్నాయి?

7. కింది పేరాను చదవండి. నామవాచకాలను, సర్వనామాలను, క్రియలను గుర్తించి రాయండి.

“నెమలి మిత్రమా! నేను వేటకోసం రాలేదు. నేను పరిసరాలను ప్రేమించే వ్యక్తిని. అడవి అందాలను మిమ్మలను చూద్దామని వచ్చాను. మీరు నన్ను సందేహించవలసిన పనిలేదు. నేను మేలు చేసేవాడిని కాను. పక్షులకు ఆహారంగా వేద్దామని ధాన్యాలు తెచ్చాను అన్నాడు మనిషి.

| నామవాచకాలు | సర్వనామాలు | క్రియలు |
|---|---|---|
| .......................... | .......................... | .......................... |
| .......................... | .......................... | .......................... |
| .......................... | .......................... | .......................... |

8. ఉక్తలేఖనం

దీనిలో భాగంగా ఉపాధ్యాయుడు పది పదాలు చెప్పాలి. అందులో సరళపదాలు 3 ద్విత్వ 3, సంయుక్త 2, సంశ్లేష 2 పదాలు చెప్పాలి.

9. కింది పదాలను చదవండి. వాటిని ఉపయోగించి వాక్యాలు రాయండి.

అ. వేకువ జాము - తలంటు స్నానం

ఆ. ఆటలు - చదువు

ఇ. దినచర్య - మంచి అలవాటు

10. కింది పదాలను సొంత మాటల్లో ఉపయోగించి రాయండి.

అ. ఆశ్చర్యం

ఆ. కలుషితం

ఇ. అవసరాలు

11. కింది పదాల ఆధారంగా చిన్న చిన్న వాక్యాలతో పేరా రాయండి.

నవంబరు 14 - చాచానెహ్రూ - పుట్టిన రోజు - బాలల దినోత్సవం - గులాబి పువ్వులు - ఆటల పోటీలు - బహుమతులు - మిఠాయిలు

12. ఇచ్చిన ఆధారాలతో “అడవి” గురించి ఒక పేరాను రాయండి.




13. మీ పాఠశాల గురించి ఐదు వాక్యాలు రాయండి.

14. మీ కిష్టమైన పండుగను గూర్చి సొంత మాటల్లో రాయండి.

15. విన్నది లేదా చదివిన కథను సొంత మాటల్లో రాయండి.